క్లుప్తంగా

బీసీబంధులో పద్మశాలీలను విస్మరించారు



మాట్లాడుతున్న పంతం రవి

సిరిసిల్లటౌన్: బీసీ బంధు పథకంలో పద్మశాలీలను విస్మరించడం విడ్డూరమని సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. బీసీబంధు పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నామని అదే క్రమంలో పద్మశాలీలకు పథకాన్ని అందివ్వకపోవడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. సిరిసిల్లలో బీసీబంధు ద్వారా మంత్రి కేటీఆర్ 600 మందికి చెక్కులు అందించారని అందులో పద్మశాలీలకు స్థానం కల్పించకపోవడం శోచనీయమన్నారు. సమావేశంలో నాయకులు సామల మల్లేశం, అజ్జవేణు, మంచికట్ల రమేశ్ పాల్గొన్నారు.

గోశాలకు రాజన్న కోడెలు



కోడెలను అందజేస్తున్న అధికారులు

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లోని రాజన్న గోశాలలోని కోడెలను హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం వనమాలకనపర్తి గ్రామానికి చెందిన జైదుర్గ గోశాలకు 20 కోడెలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు శ్రీనివాస్, నరసింహమూర్తి, శ్యామ్, శంకర్ పాల్గొన్నారు.

విధుల్లో చేరిన తహసీల్దార్లు



గణేశ్

ముస్తాబాద్: ముస్తాబాద్ తహసీల్దార్ కుందారపు గణేశ్ బుధవారం విధుల్లో చేరారు. ఇక్కడి తహసీల్దార్ మునీందర్ నిజామాబాద్ జిల్లాకు బదిలీ కాగా, కామారెడ్డి జిల్లా జుక్కల్ తహసీల్దార్‌గా పనిచేసిన గణేశ్ బదిలీపై వచ్చారు. ఆయనకు డీటీ సురేశ్, ఆర్‌ఐ శ్యామ్, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

కోనరావుపేట తహసీల్దార్‌గా ఉమాశంకర్



ఉమాశంకర్

కోనరావుపేట: తహసీల్దార్‌గా ఏ. ఉమాశంకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ రవికాంత్ జగిత్యాల జిల్లాకు బదిలీకాగా, పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలో పనిచేస్తున్న ఉమాశంకర్‌ను కోనరావుపేట మండలానికి బదిలీ చేశారు. బుధవారం డీటీ సత్యనారాయణ నుంచి బాధ్యతలు స్వీకరించారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



సిరిసిల్లఅర్బన్: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



కోనరావుపేటలో..

సిరిసిల్లఅర్బన్: జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనాథ్ జెండా ఆవిష్కరించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు చుక్క రాజశేఖర్, రెడ్డి మల్ల భాను, రోహిత్‌నాయక్, అకేనీ సతీష్, చిందం శ్రీనివాస్, గడ్డం మధుకర్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్ కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సంతోష్, పసుల వెంకటి, బాలపోచయ్య, జమాల్, నరేశ్, నరేందర్‌రెడ్డి, మధు, బాబు, వెంకట్‌రెడ్డి, రమేశ్, మల్లేశం, మహేందర్‌రెడ్డి, కుమార్, సంతోష్‌బాబు, అజ్మత్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్ జెండా ఆవిష్కరించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్, నాయకులు పయ్యావుల శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, విజయ్, అనూష్, సాహిల్, ప్రణీత్, చరణ్, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

చందుర్తి: మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతుపూరి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి అజయ్, దారం చంద్రం, సంకోజీ హరీశ్, గుంటుక అనిల్, పూడూరి జీవన్‌రెడ్డి, రాంరెడ్డి ప్రశాంత్, ఏరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, శీలం గణేశ్, అభి, ఈగ రమేశ్ పాల్గొన్నారు.

కోనరావుపేట: మండల కేంద్రంలో జిల్లా కార్యదర్శి నాగండ్ల భూమేశ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ ధర్మపురి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు

- 5.6 కిలోమీటర్ల రోడ్డుకు రూ.14 కోట్లు



ముస్తాబాద్, మోహినికుంట సింగిల్ లేన్

ముస్తాబాద్: నిజాం కాలం నాటి ముస్తాబాద్–మోహినికుంట రహదారి విస్తరణకు నిధులు మంజూరు చేశారు. ముస్తాబాద్ నుంచి సిద్దిపేట జిల్లా దుబ్బాకకు వెళ్లే రహదారి సింగిల్ లేన్‌గా ఉన్న సంగతి తెలిసిందే. ఎన్నో సంవత్సరాలుగా ఈ రహదారిని డబుల్ లేన్‌గా అభివృద్ధి చేయాలని రెండు జిల్లాల ప్రజలు కోరుతున్నారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో రోడ్డు విస్తరణ పనులకు మోక్షం లభించింది. ఈమేరకు ఆర్‌అండ్‌బీ కరీంనగర్ సీఈ బుధవారం జీవో జారీ చేశారు. రూ.14 కోట్ల వ్యయంతో 5.6 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులకు పరిపాలన అనుమతులు ఇచ్చారని ఏఈ నరేందర్ తెలిపారు. వారం రోజుల్లో టెక్నికల్ మంజూరు అనంతరం టెండర్‌కు వెళ్లనున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణతో మరింత అభివృద్ధి జరుగుతుందని గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న నాయకులు

కోనరావుపేట: పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు కొన్ని రోజులుగా కోడిగుడ్లు పెట్టడంలేదని తెలుసుకుని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్‌తో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలని కోరారు. పాఠశాలలో టీచర్ల కొరత ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చందనగిరి గోపాల్, పెంతల శ్రీనివాస్, రాస రవీందర్‌రెడ్డి, నాగండ్ల భూమేశ్, ప్రదీప్, వినయ్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



పత్తి చేలు పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

వేములవాడరూరల్/బోయినపల్లి: వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి, బోయినపల్లి మండలంలోని స్తంభంపల్లి, బూర్గుపల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రైతుల పత్తి, వరి చేలను జగిత్యాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు రజనీకాంత్, ఓంప్రకాశ్, బలరామ్, లక్ష్మి, జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ మదన్ మోహన్‌రెడ్డి, ఎం.రాజేంద్రప్రసాద్ బుధవారం క్షేత్రస్థాయి సందర్శన చేశారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు వివరించారు.

అర్హులందరికీ బీసీబంధు ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన



రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: అర్హులైన బీసీలందరికీ బీసీ బంధు పథకం కింద రూ.లక్ష ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్తాబాద్‌లో బుధవారం ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, సిద్దిపేట, కామారెడ్డి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో అర్హులుగా 800 మందిని గుర్తించి, కేవలం 35 మందికి మాత్రమే మంజూరు చేశారన్నారు. వారిలో బీఆర్‌ఎస్ కార్యకర్తలకే అధికంగా కేటాయించారని ఆరోపించారు. ట్రాఫిక్ స్తంభించడంతో ఎస్సై శేఖర్‌రెడ్డి ఆందోళన చేస్తున్న వారిని సముదాయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రవి, మిర్యాల్‌కార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, షాట్‌పుట్, 800 మీటర్ల పరుగు పందెం తదితర క్రీడలు నిర్వహించారు. విజేతలకు స్వాతంత్య్ర దినోత్సవం రోజు బహుమతులు అందచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ర్యాకం రాజేశ్, ఉపాధ్యక్షుడు బాలగోని శ్రీనివాస్, కార్యదర్శి నల్ల సతీశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్



ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో ప్రైవేట్ వ్యాపారాలా?

వేములవాడరూరల్: వేములవాడ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు వ్యాపారం నిరాటంకంగా సాగిస్తున్నా, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మండల పరిషత్ ఆవరణలో ప్రధానంగా వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. వాటిలో తహసీల్దార్ కార్యాయలం ఒకటి. ఈ ఆవరణలో ఎలాంటి ప్రైవేట్ కార్యక్రమాలు కాని, వ్యాపారాలు కాని నిర్వహించరాదు. కాని కొంతమంది బడా వ్యాపారులు కార్యాలయ ఆవరణలో యథేచ్ఛగా శిబిరాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ వ్యాపారానికి సదరు అధికారులు అనుమతులు ఇవ్వడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రశ్నించాల్సిన అధికారి: రజిత, డిప్యూటీ తహసీల్దార్, వేములవాడ
ఫోన్ నెంబర్ : 99893 46314

డిగ్రీ కళాశాల మంజూరుపై సంబరాలు



ఏబీవీపీ సంబరాలు



కేక్ కట్ చేసిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో ప్రభుత్వం డిగ్రీ కళాశాలను మంజూరు చేయడంపై ఏబీవీపీ, ఎస్‌ఎఫ్‌ఐలు వేర్వేరుగా సంబరాలు జరుపుకున్నారు. పాత బస్టాండ్‌లో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఏబీవీపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ తమ పదేళ్ల సుదీర్ఘ పోరాటం వల్లనే ప్రభుత్వం డిగ్రీ కళాశాలను మంజూరు చేసిందన్నారు. ఉమ్మడి మండల నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్ కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ కళాశాల కోసం తాము అలుపెరగని పోరాటాలు చేశామన్నారు. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ కళాశాల అందుబాటులో లేక ఇంతకాలం ఉన్నత విద్యకు దూరమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిలాష్, దిలీప్, సంతోష్, రాకేశ్, నవ్య, అక్షయ పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

సిరిసిల్లటౌన్: మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర సర్కారుపై ఉందని డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ కోరారు. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో మాజీ సర్పంచులు చేపడుతున్న నిరాహార దీక్షల్లో రెండో రోజు బుధవారం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు ప్రారంభించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాజీ సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. దీక్షల్లో నాలుక సత్యం, వెంకట్రావ్‌రెడ్డి, గుమ్మడి కాంతయ్య, జంగిటి దుర్గయ్య, మల్లేశం, లక్ష్మీరాజం, నారాయణ, లక్ష్మణ్, రాజమల్లయ్య, ఎల్లయ్య, దేవదాసు, సత్యయ్య పాల్గొన్నారు.

21న గద్దర్ సంస్మరణ సభ



మాట్లాడుతున్న గుంటి వేణు

సిరిసిల్లటౌన్: సుదీర్ఘ కాలం దళిత, బహుజనుల అభ్యున్నతి కాంక్షిస్తూ ప్రజాయుద్ధనౌక గద్దర్ సాగించిన పోరాటం అన్ని వర్గాలకు స్ఫూర్తిదాయకమని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. గద్దర్ సంస్మరణ సభ నిమిత్తం బుధవారం స్థానిక కార్మిక భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ పోరాటంలో గద్దర్ పాత్ర అనిర్వచనీయమని, ఆయన చూపిన ఆదర్శం అమోఘమన్నారు. ఈనెల 21న స్థానిక సిరిసిల్ల వాసవీ కల్యాణ మంటపంలో గద్దర్ సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ప్రజాకళాకారిణి విమలక్క, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ కేంద్ర కార్యవర్గసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి అద్దంకి దయాకర్, డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి పాల్గొంటారన్నారు. సమావేశంలో దళిత, బహుజన నాయకులు రాగుల రాములు, కానాపురం లక్ష్మణ్, అంకని భాను, గొట్టె రుక్మిణి, పంతం రవి, కంసాల మల్లేశం పాల్గొన్నారు.

పాఠశాలకు సీసీ కెమెరాలు అందజేత



సీసీ కెమెరాలు అందజేస్తున్న సాగర్

తంగళ్లపల్లి: మండలంలోని ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి బుర్ర సాగర్ పాఠశాలకు బుధవారం నాలుగు సీసీ కెమెరాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బండి ఉపేందర్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు సేవలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, రవిందర్, గాజంగి కీర్తి, గంగాభవాని, పద్మ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో ఈవీఎం

వేములవాడ: ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఈవీఎంలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఆర్డీవో కార్యాలయంలో ఈవీఎంలను ఏర్పాటు చేసి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇంతేకాకుండా గ్రామగ్రామానికి చేరుకుని ఈవీఎంలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నారు.

సమరయోధుల త్యాగాలు మరవలేనివి



సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

సిరిసిల్లఅర్బన్: స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలు మరవలేనివని బీజేపీ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడేపు రవీందర్ అన్నారు. బుధవారం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా స్వాతంత్య్ర సమరయోధుడు గోక నారాయణ, మాజీ సైనికులు మహేశ్, పవన్, చంద్రశేఖర్, ఆంజనేయులు, దేవరాజు, రమేశ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు శీలం రాజు, కౌన్సిలర్లు బోల్గం నాగరాజు, గూడూరి భాస్కర్,పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల మంజూరు అయ్యే వరకు పోరాటం



రోడ్డుపై బైఠాయించిన నాయకులు, విద్యార్థులు

ముస్తాబాద్: ముస్తాబాద్‌కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరయ్యే వరకు ఉద్యమం చేస్తామని బీజేవైఎం మండల అధ్యక్షుడు కుడుకల జనార్దన్ అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల ఎదుట బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి బుధవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఏడాది క్రితం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి మండల ప్రజలను, విద్యార్థులను మోసం చేశారన్నారు. ఇప్పుడు విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడిచిన కళాశాల మంజూరు జీవో రాలేదన్నారు. ఎంతోమంది పేదలు, బాలికలు ఉన్నత విద్యకు దూరమవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎల్లారెడ్డిపేటకు డిగ్రీ కళాశాల మంజూరు చేసిన ప్రభుత్వం, ముస్తాబాద్‌పై ఎందుకు వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. రాస్తారోకోతో ఇరువైపుల ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఏఎస్సై వెంకటరమణ నాయకులను శాంతింపచేసి ధర్నా విరమింపచేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్‌రెడ్డి, పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని వినతి

అలాగే ముస్తాబాద్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్ గణేశ్‌కు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్ బుధవారం వినతిపత్రం అందజేశారు.

ఇల్లంతకుంటకు 50 పడకల ఆస్పత్రి మంజూరు

ఇల్లంతకుంట: ఇల్లంతకుంటలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సభ దృష్టికి తీసుకుపోవడంతో ప్రభుత్వం 30 పడకల ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేస్తున్నట్లు జీవో విడుదల చేయడంతో పాటు ఆస్పత్రి నిర్మాణానికి రూ.17.50 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

కోనరావుపేట: మారుమూల ప్రాంతమైన కోనరావుపేట మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు పాకాల కార్తీక్‌గౌడ్ అన్నారు కోనరావుపేట మండలకేంద్రానికి గతంలో అప్పటి విద్యామంత్రి కడియం శ్రీహరి వచ్చినప్పుడు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మంత్రి కేటీఆర్ చొరవ తీసుకుని కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

యువత చైతన్యవంతులు కావాలి



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న వికాశ్, దీప

రుద్రంగి: యువత చైతన్యవంతులు కావాలని అప్పుడే అభివృద్ధి జరుగుతుందని ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని వికాశ్ అన్నారు. స్థానిక గంగపుత్ర యూత్ వెల్ఫేర్ అసోషియేషన్ సంఘం భవనంలో వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఆయన సతీమణి డాక్టర్ దీప, స్థానిక సర్పంచ్ తర్రె ప్రభలత కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. స్థానిక మహాలక్ష్మి కాలనీ, అంబటివాడ, దర్గమ్మ వాడ అంబేద్కర్‌కాలనీ, రామకిష్టాపూర్ కాలనీలు వాటర్ ప్లాంట్‌లకు దూరంగా ఉన్నాయని, ఫ్లోరైడ్ ప్రభావం ఉన్నా విధిలేని పరిస్థితుల్లో ఆ నీటినే తాగుతూ రోగాల బారిన పడుతున్నారని దేశవేని వినోద్ అనే యువకుడు ట్విట్టర్‌లో మెసెజ్ పోస్టు చేశాడని చెన్నమనేని వికాశ్ తెలిపారు. ఆ పోస్టుకు స్పందించి ఎంక్వైరీ చేసి సమస్యను గుర్తించి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత చైతన్యవంతులై ఇలా గ్రామాల్లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే ఫౌండేషన్ సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ట్వీట్ చేసిన దేశవేని వినోద్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మహాలక్ష్మి గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఎల్ల గంగాధర్, ఉపాధ్యక్షుడు దేశవేని గంగాధర్, సంఘం సభ్యులు దేశవేని శ్రీనివాస్, ధర్మేంధర్, భూమేశ్, భూమయ్య, విక్రమ్, నర్సయ్య, నరేశ్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

హోమియో వైద్యంపై అవగాహన

ముస్తాబాద్: మండలం గూడూరులో హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై వైద్యాధికారి శశిప్రభ అవగాహన కల్పించారు. సర్పంచ్ చాకలి రమేశ్, ఫార్మసిస్టు రాజేశ్వర్, ఎంఎల్ హెచ్‌పీ రజిత, ఆశ వర్కర్ విజయ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేత

ముస్తాబాద్: మండలంలోని మోహినికుంటలో ఆర్టీసీ సేవలపై దుబ్బాక ఆర్టీసీ డిపో ప్రతినిధి మెరుగు నాంపెల్లి బుధవారం అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్‌లను శుభకార్యాలు, పెండ్లిళ్లకు వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్వకుంట్ల వనజ దివ్యాంగులకు బస్‌పాస్‌లను అందజేశారు. రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోపాల్‌రావు, ఉపసర్పంచ్ సంధ్య, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ రాజేశం పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం గడువు పెంచాలి

బోయినపల్లి: గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువు పెంచాలని బీజేపీ చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్, మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి బుధవారం ఎంపీడీవో నల్లా రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని గుంటపల్లిచెరువు తండాలో పశువులకు వ్యాపిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణకు బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ పిల్లి రేణుక, పశువైద్యాధికారిణి రేణుక, సర్పంచ్ సునిత, సిబ్బంది పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్ గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, పశువైద్యాధికారి అంజిరెడ్డి, సిబ్బంది తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్‌లో లబ్ధిదారులకు మంజూరైన రూ.3 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండల ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ మామిండ్ల తిరుపతిబాబు, సర్పంచ్ కోల అంజమ్మ బుధవారం పంపిణీ చేశారు.

నోటుబుక్కులు పంపిణీ

వీర్నపల్లి: మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంబేద్కర్ ప్రాథమిక పాఠశాలలో చెన్నాడి మార్తండరావు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

గృహలక్ష్మి దరఖాస్తుల గడువు పెంచాలి

ఇల్లంతకుంట: రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి దరఖాస్తుల గడువును మరో పది రోజులు పెంచాలని బీజేపీ రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం ఒక ప్రకటనలో కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఎల్లారెడ్డిపేట: ఈ నెల 13న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతోత్సవ పోస్టర్‌ను జైగౌడ వ్యవస్థాపక అధ్యక్షుడు వట్టికూటి రామారావు బుధవారం ఆవిష్కరించారు. ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంట కార్తీక్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

కొదురుపాకలో క్రీడాపోటీలు

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కొదురుపాక, నీలోజిపల్లి రెండు గ్రామాల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

వేములవాడ: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పోలీస్ యాప్ ద్వారా పట్టుకుని తిరిగి వారికి బుధవారం టౌన్ సీఐ కరుణాకర్ అప్పగించారు. వేములవాడ పట్టణానికి చెందిన ముద్రకోల లక్ష్మి, చందుర్తికి చెందిన అన్నాడి దినేశ్ సెల్‌ఫోన్ పోగొట్టుకుని పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు.

పారాయణం ప్రారంభం

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని సత్సంగ సదనంలో రెండు రోజులపాటు నిర్వహించే సుందర కాండ పారాయణ కార్యక్రమాన్ని బుధవారం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ ఫణీంద్రకుమార్ శర్మ ప్రారంభించారు.

ముస్లింల సమస్యలు పరిష్కరించాలి

తంగళ్లపల్లి: మంత్రి కేటీఆర్ మండలంలోని ముస్లింల సమస్యలు పరిష్కరించాలని మదీనా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ హమీద్ కోరారు. బుధవారం స్థానిక మదీనా మజీద్‌లో మండల స్థాయి ముస్లిం నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కబ్రస్థాన్‌కు 20 గుంటల స్థలం, ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలన్నారు. 30 ముస్లిం కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, మైనార్టీ రుణాలు ఇవ్వాలన్నారు. మండల కేంద్రంలో షాదీఖానా, కమిటీ హాల్ ఏర్పాటు చేయాలన్నారు. పాత మజీద్ స్థలంలో కొత్త మజీద్ నిర్మించాలన్నారు. సమావేశంలో అడహక్ కమిటీ ఇన్‌చార్జి మహమ్మద్ తాజోద్దిన్, సిరిసిల్ల ఇంతజామీ మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సలీం, మాజీ అధ్యక్షుడు యూసుఫ్, ఉస్మాన్ నాయకులు పాల్గొన్నారు.